అమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి కొప్పుల పూజలు

ధర్మపురి,ఫిబ్రవరి16: విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబసమేతంగా పూజలు నిర్వహించారు. మాజీ మంత్రికి దేవాలయ సిబ్బంది స్వాగతం పలుకగా పండితులు పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వదించారు. అనంతరం అమ్మవారికి మాజీ మంత్రి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 447 OF 2022

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
B.Krupal & Others ...Opponents

NOTICE

To
O-1 BANDARI KRUPAL, S/o. RAJALINGAM, H.No.1-3-402/2, Chaitanya Nagar, Metpally, Dist. Jagtial.
O-3 MAHAMMAD BABAR ,S/o. MAHAMMAD GOUSMIA, H.No.4-4-54, Vill: Islampura, Dist. Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am be fore The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 387 OF 2022

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
D.Srinivas & Others ...Opponents

NOTICE

To
O-1 DURSHETTI SRINIVAS , S/o. THIRUPATHI, H.No.6-2-41/1, Hanuman Wada, Dist. Jagtial.
O-2 BANDARI KRUPAL ,S/o. RAJALINGAM, H.No.1-3-402/2, Chaitanya Nagar, Metpally, Dist. Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-AII

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, Kongari Soujanya, D/o. Kongari Mohan Reddy @ Padigela Soujanya W/o. Padigela Shankar Reddy Age 27 years, R/o. H.No. 2-84/2, Gullapeta Village Jagtial Dist after Diversed changed my name as Kongari Soujanya D/o. Kongari Mohan Reddy.
NTK-311088

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

శంకర్ బాధ్యతల స్వీకరణ

కథలాపూర్, ఫిబ్రవరి 16 : కథలాపూర్ ఎంపీడీవోగా మాలోత్ శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ జనార్దన్ సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ఎంపీ డీవోగా పని చేసిన శంకర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. శంకర్‌ను ఎంపీపీ రేవతి శాలువాతో సన్మానించారు.

చిన్నారి ఆపరేషన్‌కు ఆర్థిక సాయం

కొడిమ్యాల, ఫిబ్రవరి 16 : మండల కేంద్రానికి చెందిన చిలువేరి నరేశ్ 4 నెలల కూతురు గుండె సంబంధిత ఆపరేషన్‌కు మల్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రూ.6 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం వారి ఇంటికి వెళ్లి అందచేశారు. నాయకులు ముత్యంరెడ్డి, నక్క అనిల్, సతీష్‌రెడ్డి తదితరులున్నారు.

జేఎన్టీయూలో రక్తదాన శిబిరం

కొడిమ్యాల, ఫిబ్రవరి 16 : నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈఈఈ నాలుగో సంవత్సరం విద్యార్థి సూర్యతేజ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కామాక్షి ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించగా కరీంనగర్ రెడ్ క్రాస్ సొసైటీ వారు రక్తం సేకరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాధా కృష్ణారెడ్డి, మహేష్, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ

కథలాపూర్, ఫిబ్రవరి 16 : అంబారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంజల కీర్తన, చింత శరణ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలో ప్రతిభ చాటారని హెచ్ఎం కిషన్‌రావు శుక్రవారం తెలిపారు. భువనగిరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టులో కీర్తన, శరణ్యకు అవకాశం దక్కిందన్నారు. ఈ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ బహుమతి సాధించిందని చెప్పారు. విద్యార్థులను హెచ్ఎం, పీఈటీ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

టీబీ ముక్త్ గ్రామపంచాయతీగా ఊట్‌పెల్లి

కథలాపూర్, ఫిబ్రవరి 16 : టీబీ ముక్త్ గ్రామపంచాయతీగా ఊట్‌పెల్లి ఎంపికైందని జిల్లా వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఊట్‌పెల్లి గ్రామాన్ని అధికార బృందంతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ఎన్‌వీబీడీసీపీ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, వైద్యాధికారి సింధూజ, సూపర్‌వైజర్ భూషణ్, చిన్న రాజం పాల్గొన్నారు.

జ్యోతి స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

జగిత్యాల, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థులకు గీతా విద్యాలయం గ్రౌండ్‌లో జ్యోతి స్పోర్ట్ మీట్ -2024 పేరిట క్రీడా పోటీలు పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ట్రాస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల డైరెక్టర్లు రజిత, అజిత పాల్గొన్నారు.

నలుగురిపై కేసు

మెట్‌పల్లి,ఫిబ్రవరి16:మెట్‌పల్లి పట్టణంలోని గాయత్రి దవాఖాన వైద్యుడు నీలి సాగర్‌పై దాడికి పాల్పడిన ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. గుండెనొప్పితో చికిత్స కోసం వచ్చిన అబ్బూరి చిన్నమల్లయ్యకు సరైన చికిత్స అందించకపోవడం వల్లే మృతి చెందాడని, అతడి మృతికి వైద్యుడే కారణమంటూ మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు గురువారం సాయంత్రం ఆందోళనకు దిగారు. డాక్టర్ సాగర్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన అబ్బూరి మహేశ్, రాకేశ్, శ్రీనివాస్, అశోక్‌గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 298 OF 2022

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
S.Srinivas & Others ...Opponents

NOTICE

To
O-1 SAJJANAPU SRINIVAS , S/o. GANGARAM, H.No.3-1-89, Market Road, Dubbawada, Metpally, Dist. Jagtial.
O-2 KAPPALA SRINIVAS ,S/o. SUNDARAIAH, H.No.1-10-55, Kala Nagar, Metpally, Dist. Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

కోరుట్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు, సంఘం నాయకులు

సార్వత్రిక సమ్మెకు మద్దతు

జగిత్యాల/ మెట్‌పల్లి / పెగడపల్లి/ జగిత్యాల టౌన్ /కోరుట్ల/ జగిత్యాల కలెక్టరేట్ , ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జిల్లాలో చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, ఎల్ఐసీ యూనియన్, మధ్యాహ్న భోజన , ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నానిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు కొత్త బస్టాండ్ వద్ద బైఠాయించి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టీఎన్‌జీవో, నాలుగో తరగతి ఉద్యోగులు, పెన్షనర్లు, అనుబంధ సంఘాల ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.మెట్‌పల్లి పట్టణంలో ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. పెగడపల్లి మండలంలో వ్యాపార, వాణిజ్య రంగాల వారు బంద్ చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికులు నిరసన చేపట్టారు.

నీటి కొరత లేకుండా చూడాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- డీ-52 కెనాల్ పరిశీలన

కెనాల్ నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల/మేడిపల్లి, ఫిబ్రవరి 16 : జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలకు నీటి కొరత లేకుండా చూడాలని,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజ య్ కుమార్ అన్నారు. శుక్రవారం మేడిపల్లి మండలం తొంబారావుపేటలో డీ-52 కెనాల్ తూము ద్వారా రాయికల్ మండలంలోని పలు గ్రామాలకు ఎస్సారెస్పీ నీటిని వదలగా రైతు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో డీ-52 కెనాల్‌కు తూమును నాలుగేండ్ల క్రితం ఏర్పాటు చేశారన్నారు. దీంతో రాయికల్ మండలంలోని చెరువులు జలకళను సంతరించు కున్నాయని చెప్పారు. 15 గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మండలంలో రూ.కోటి 34 లక్షలతో ఆరు చెక్ డ్యాంల నిర్మించామని గుర్తు చేశారు. నేడు రాయికల్‌లో 300 ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి ఉందని, ఎస్సారెస్పీలో 38 టీఎంసీల నీరు ఉందని, ఎస్సారెస్పీ స్టేజ్1 ఆయకట్టుకు నీటి కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సారెస్పీ నీటిని వరద కాలువ ద్వారా మిడ్ మానేరు, దిగువ ప్రాంతాలకు తరలించడం ఖండిస్తున్నామన్నారు. మేడిగడ్డ పిల్లర్‌ను బాగు చేసి, ప్రాణహిత ద్వారా దిగువ ప్రాంతాలకు నీరు తరలించాలని సూచించారు. ఇక్కడ రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఏఎంసీ మాజీ చైరన్ గన్నే రాజిరెడ్డి, కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ రాజారత్నాకర్ రావు, నాయకులు భీమయ్య, సంగ రమేశ్, ధర్మారెడ్డి, సంతోష్ రెడ్డి, భూంరెడ్డి ఉన్నారు.

అర్థరహిత ఆరోపణలు సరికాదు

బీఆర్ఎస్ నాయకుడు మారం జలేందర్‌రెడ్డి

వెల్గటూర్, ఫిబ్రవరి 16 : వ్యక్తిగత ఆదరణను చూసి ఓర్వ లేక అర్థరహిత ఆరోపణలు చేయాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎండపల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు మారం జలేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎండపల్లి గ్రామానికి గడిచిన 5 ఏండ్లలో రూ. 4 కోట్ల అవినీతి జరిగిందని ఎండపల్లి ఎంపీటీసీ ఎండీ బషీర్ అర్థరహిత ఆరోపణలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. అవినీతి జరిగినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని, నిరూపించకుంటే ముక్కు నేలకు రాస్తారా అని సవాల్ విసిరారు. ఇక్కడ వెల్గటూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సతీశ్, నాయకులు రవీందర్, మల్లారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో కోరుట్ల పశు వైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ఫిబ్రవరి 16: ఈఎంఆర్ఐ గ్రీన్ వెల్త్ సర్వీసెస్ సంస్థ ఈ నెల 12న నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో పీవీ నరసింహారావు పశువైద్య కళాశాల వెటర్నరీ వైద్య విద్యార్థులు 20 మంది వెటర్నరీ డాక్టర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అలాగే జీవీకే సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 10 మంది వెటర్నరీ డాక్టర్లుగా ఉద్యోగాలు సాధించారు. కళాశాల విద్యార్థులు ప్రాంగాణ నియామకాల్లో ఎంపికకావడం ఆనందంగా ఉందని అసోసియేట్ డీన్ మాధవరావు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ సంస్థ ప్రతినిధులు డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ రంగారావు, సత్య ప్రసాద్, తుశార్ ఆనంద్‌సాయి, ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ రాధాకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

బాలికను చితకబాదిన సహచర విద్యార్థి తండ్రి

మల్యాల ప్రభుత్వ పాఠశాలలో ఘటన
బాధిత విద్యార్థిని తండ్రి ఫిర్యాదు

మల్యాల, ఫిబ్రవరి 16: ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ జరగగా, బాలికపై, సహచర బాలుడి తండ్రి చేయి చేసుకున్న ఘటన మల్యాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగోతరగతి చదువుతున్న ఓ బాలిక, ఓ బాలుర విద్యార్థుల మధ్య తరగతి గదిలో చిన్న గొడవ జరిగింది. ఈ విషయాన్ని బాలుడి తన తండ్రికి చెప్పగా, పాఠశాల ఆవరణలోని బాలిక(విద్యార్థిని)పై అతడు విచక్షణారహితంగా చేయి చేసుకున్నాడు. పాఠశాల ఆవరణలోనే ప్రధానోపాధ్యాయుడి దృష్టికి సమస్యను తీసుకురాకుండా, నేరుగా విద్యార్థినిని కొట్టిన పేరెంట్‌పై బాలిక తండ్రి మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్‌కుమార్‌ను వివరణ కోరగా.. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల సమయంలో గొడవ జరిగినట్లు గుర్తించామన్నారు. ఈ విషయమై శనివారం రోజున పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ సమావేశంలో చర్చించి చర్యలు తీసుకున్నందుకు సమావేశాన్ని సైతం ఏర్పాటు చేశామని తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

టీ-లైఫ్ సంస్థ ప్రారంభోత్సవంలో కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఫిబ్రవరి 16 : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీ-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన సంస్థ కార్యాలయాన్ని జిల్లా జడ్జి నీలమ, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మహిళ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని సూచించారు. సంస్థ నిర్వహకులు దీపికా రెడ్డి, శిరీషారెడ్డిని కలెక్టర్ అభినందించారు. జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ మహిళల రక్షణకోసం చట్టాలు చేసిన సమాజంలో మహిళలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. టీ లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ దీపికారెడ్డి టీ-లైఫ్ సంస్థ ఏర్పాటు, లక్ష్యాల గురించి వివరించారు. డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, మెప్మా అధికారి దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, డీఆర్డీవో, టీలైఫ్ జిల్లా ఆర్గనైజర్ శిరీషారెడ్డి, బొడ్డు వనిత, లావణ్య, సమత ఉన్నారు.

హెచ్ఎంలకు ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ జాబితా

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 16 : ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఇంటెలిజెన్స్ విభాగం నుంచి అందిన యాంటిసిడెంట్స్ నివేదికల ఆధారంగా ఉపాధ్యాయుల జాబితా, ప్రొఫార్మాలు జిల్లాలోని హెచ్ఎంలు, ఎంఈవోలకు పంపినట్లు డీఈ వో జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రమ సంఖ్య 1నుంచి 30 వరకు గల ఉపాధ్యాయులు ఈ నెల 19న, క్రమ సంఖ్య 31 నుంచి 52 వరకు గల వారు ఈ నెల 20న, ప్రమోషన్ క్యాడర్‌లో రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ ఉపాధ్యాయులు ఈ నెల 21న హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల నిజ సర్వీస్ పుస్తకం, సర్టిఫికెట్లు, ప్రొఫార్మాలతో సర్వీసు వివరాల పరిశీలనకు తీసుకురావాలని అన్నారు.

కూచిపూడి నాట్యంలో చిన్నారి ప్రతిభ

మారుతీనగర్, ఫిబ్రవరి 16 : మెట్‌పల్లిలోని చైతన్యనగర్‌కు చెందిన ఎలగందుల అజయ్-శామిలి కుమార్తె ఎలుగందుల స్థైర్య కరీంనగర్‌లో జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన కూచిపూడి నాట్యంలో ఉత్తమ ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా నిర్వాహకులు చిన్నారిని మెమెంటో, శాలువాతో సత్కరించారు.

రథసప్తమి వేడుకలు

జగిత్యాల, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్యనారాయణ, ధనలక్ష్మీ సహిత శ్రీ ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధికాసంజయ్ విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, పాల్తెపు శంకర్, గట్టు రాజేందర్, డాక్టర్ ధనుంజయ్, డాక్టర్ నాగరాజు, రామచంద్రం పాల్గొన్నారు.

కోరుట్ల, ఫిబ్రవరి 16: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మన గుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ యోగా గురువు కస్తూరి రాజన్న , హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కన్వీనర్ మంచాల జగన్ ఉన్నారు.

భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి,ఫిబ్రవరి16: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామిరి అనుబంధ యమధర్మరాజు ఆలయంలో శుక్రవారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్, వొద్దిపర్తి కళ్యాణ్, బొజ్జ సంతోష్, సంపత్, ఉన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16 : చట్టాలు, నేరాలు, సైబర్ మోసాలు, సామాజిక అంశాల పట్ల పోలీసు కళాబృందాలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సూచించారు. పోలీసు కళాబృందం సభ్యులకు పోలీసు శాఖ రూపొందించిన డ్రెస్ ను ఎస్పీ తన చాంబర్‌లో శుక్రవారం అందజేసి మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఆర్ఐలు జానీమియా, రామకృష్ణ, కళా బృందం సభ్యులు ఉన్నారు.

పుస్తెమట్టెల వితరణ

మేడిపల్లి/జగిత్యాల టవర్‌సర్కిల్ ఫిబ్రవరి 16 : మేడిపల్లికి చెందిన కొత్తూరు గంగాధర్, సుజాత దంపతుల కూతురు సుప్రియకు శుక్రవారం శ్రీసాయిరాం సేవా సమితి సభ్యులు పుస్తెమట్టెలు, పెండ్లి చీర, సామగ్రిని అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ మధు ఉన్నారు.

భావితరాలకు బాటలు

మారుతీనగర్, ఫిబ్రవరి 16 : భావితరాలకు బాటలు వేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు యువత రుణపడి ఉంటుందని బీఆర్ఎస్వై నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకురులతో మాట్లాడుతూ మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టి విద్య, వైద్యంపై గళమెత్తి నిరుపేద కుటుంబాలకు గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లస్థలాలను ఇచ్చి ఆదుకోవాలని కోరడం అభినందనీయన్నారు.

రాయికల్ : జిల్లా అధ్యక్షుడికి వినతిపత్రం అందిస్తున్న ఆటో డ్రైవర్లు

ఆటో కార్మికులను ఆదుకోవాలి

జగిత్యాల/రాయికల్, ఫిబ్రవరి 16 : ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డీజిల్, ఆటో సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యానికి నిరసనగా శుక్రవారం జిల్లాలోని ఆటో, జీపు, టాటా మ్యాజిక్ డ్రైవర్లు బంద్ పాటించారు. రాయికల్ మండల ఆటో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటోలు బంద్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఫ్రీ బస్సు సౌకర్యం ప్రవేశపెట్టినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 23 మంది ఆటో కార్మికులు చనిపోయారన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోకపోతే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు ప్రసాద్, మోసిన్, గంగారెడ్డి, సమీ, జలీల్, రాజం, ఆర్మూల్ల శ్రీనివాస్, ఎస్కే హైమద్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి

- శాసనసభలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- అధికార పక్షంపై పంచులతో ఆకర్షణ

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి,ఫిబ్రవరి16:కోరుట్ల పట్టణంలో అర్హులైన వెయ్యి మంది పేదల కోసం ఇళ్ల స్థలాలను గుర్తించామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల లోపు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని శాసనసభలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన జీరో అవర్‌లో నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధి పనులను ప్రస్తావించారు. కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్ నిర్మాణం పనులు 10 శాతం మిగిలి ఉన్నాయని, వాటికి వెంటనే నిధులు విడుదల చేసి వినియోగంలోకి తేవాలని కోరారు. మెట్‌పల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ఏండ్ల తరబడిగా ఒకే భవనంలో నడుస్తున్నాయని, జూనియర్ కళాశాల కోసం కొత్త భవన నిర్మాణం పూర్తి దశలో ఉందని, శిథిలావస్థలో ఉన్న ఉన్నత పాఠశాల భవన స్థానంలో కొత్త భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక డాక్టర్‌గా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో శాసనసభకు వచ్చానని, కానీ కొందరు వాడుతున్న భాష బాధాకరంగా ఉందన్నారు. వెటకారంగా మాట్లాడటం తగ్గించాలని విన్నవించారు. శాసనసభలో తొలిసారిగా ఎన్నికై రెండో సారి మాట్లాడే అవకాశం వచ్చిన సమయంలో డా. సంజయ్ కల్వకుంట్ల తనదైన శైలిలో అధికార పక్షం తీరుపై పంచులు విసిరి ఆకట్టుకున్నారు.

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు

మేడిపల్లి, ఫిబ్రవరి 16 : పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. కట్లకుంట జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు పోషకాహారం తీసుకుంటూ ప్రణాళికా ప్రకారం చదవాలని తెలిపారు. హెచ్ఎం హనుమాన్‌సాగర్, సీహెచ్‌వో దేవానంద్, పీహెచ్ఎన్ లక్ష్మి, సూపర్‌వైజర్ పద్మలత, ఎల్‌టీ విజయ పాల్గొన్నారు.

వెల్గటూర్, ఫిబ్రవరి 16 : పదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు మానసికంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలని వెల్గటూర్ పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణ్ సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల, స్తంభంపల్లి బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత, ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.

దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 16 : మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టుమిషిన్ శిక్షణకు స్టార్ మహిళా మండలి ట్రైనింగ్ సెంటర్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సాయిబాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 లోగా దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలో లేదా స్టార్ మహిళా ట్రైనింగ్ సెంటర్ కోరుట్లలో అందించాలన్నారు.

సమ్మక్క జాతరలో బోర్ వెల్ సౌకర్యం

పెగడపల్లి, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో బోర్ వెల్ సౌకర్యం కల్పించినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జాతర సందర్భంగా బోర్ వెల్ సౌకర్యం కల్పించడంపై ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: షార్ట్ సర్క్యూట్‌తో జగిత్యాలలో ఓ ఇల్లు దగ్ధ మైంది. మార్కండేయ గుడి సమీపంలో కొండబత్తిని జగన్‌కు చెందిన గూనపెంకుల ఇంటిలోంచి పొగమంటలు వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఇంట్లో ఉన్న యజమాని కొడుకు బయటకు వచ్చి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.

బీసీ కులగణన బిల్లు తీర్మానంపై హర్షం

కోరుట్ల, ఫిబ్రవరి 16: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం బిల్లు ప్రవేశపెట్టడం హర్షణీయమని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ పేర్కొన్నారు. బీసీల కులగణన బిల్లు ద్వారా రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారన్నారు.

అరుదైన ఆపరేషన్

జగిత్యాల, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని ఏటీఎం దవాఖానలో యువకుడికి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. బీర్‌పూర్ మండలం మంగేళకు చెందిన సాగర్ యూరినరీ బ్లాడర్‌లో 65ఎంఎం, 45 ఎంఎం రాళ్లను ఆపరేషన్ చేసి తీశారు. డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ సురేశ్, డాక్టర్ కళ్యాణ్ బృందం ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు.

జగిత్యాల టవర్ సర్కిల్, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని శ్రీకర దవా ఖా నలో గురువారం అరుదైన శస్త్ర చికిత్స చేసి 7 కిలోల కణతిని వైద్యులు తొల గించారు. ఆదిలాబాద్ జిల్లా జన్నారంకు చెందిన 50 సంవత్సరాల ఓ మహిళ తీవ్రమైన కడుపునొప్పితో దవా ఖానలో చేరగా శుక్రవారం డాక్టర్ చౌ టపల్లి శ్రీకాంత్, డాక్టర్ నాగరాణి రోగి కడుపులో ఉన్న ఏడు కిలోల కణతిని శస్త్ర చికిత్స చేసి తొలగించారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

కోరుట్ల, ఫిబ్రవరి 16: కోరుట్ల పట్టణ శివారు సంగెం రోడ్డు జంబిగద్దె సమీపంలోని 923 సర్వే నంబర్ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన తాత్కాలిక నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. శుక్రవారం ఉదయం పోలీసుల సహకారంతో అక్రమంగా వెలిసిన తాత్కాలిక షెడ్ల నిర్మాణాల వద్దకు చేరుకున్న అధికారులు పూర్తి బందోబస్తు మధ్య ఆక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. జంబిగద్దె ప్రాంతంలో 40 మంది తాత్కాలిక షెడ్లు, మూడు పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. గతంలో పలుమార్లు అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నా మళ్లీ పూరి గుడిసెలు వేశారు. దీంతో కలెక్టర్ అదేశాలతో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో మున్సిపల్, రెవెన్యూ, పోలీసుల సహకారంతో అక్రమ కట్టడాలను జేసీబీ, ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించి స్థలాన్ని చదును చేశారు.

తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దు

తప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. గత 60 ఏళ్లుగా 24 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు కాపాడుతున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి కేసుల్లో ఇరుక్కోవద్దు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను వినియోగిస్తాం.

- ఆర్డీవో రాజేశ్వర్